- అవినీతిని వెలికి తీసిన జర్నలిస్ట్ హత్య?
- డేటింగ్ యాప్‌ల్లో 700 మందికి మోసం
- మద్యపానంతో 7 రకాల క్యాన్సర్ ముప్పు
- అణు శాస్త్రవేత్త ఆర్ చిదంబరం కన్నుమూత
- కర్ణాటకలో మరో భూ కుంభకోణం

...లోపలి పేజీల్లో


# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


నిపుణ — పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..


ఆదివారం SUNDAY 5.1.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 211 ‖ వెల (Price) రూ.8.00


షష్ఠి

ఆదివారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-55. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 8-15 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 8-17 వరకు. వర్జ్యం: తెల్లవారుజామున 5-25 నుంచి మర్నాడు ఉదయం 6-56 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-31 నుంచి సాయంత్రం 5-54 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-25 నుంచి సాయంత్రం 5-10 వరకు. అమృతకాలం: పగలు 12-39 నుంచి పగలు 2-11 వరకు.



PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


మాట తప్పిన కాంగ్రెస్

# బారాబర్ మోసమే!

## చెప్పింది 15 వేలు.. ఇస్తామంటున్నది 12 వేలు



ఇంకో ముసుగు తొలగిపోయింది. గ్యారెంటీలన్నీ గాల్లో మూటలేనని మరోసారి తేలిపోయింది. తానిచ్చిన హామీకి తానే తూట్లు పొడువడం తన నైజమని కాంగ్రెస్ మరోమారు చాటుకున్నది. ఒక్కో పంట సీజన్‌లో ఎకరానికి కేసీఆర్ ఇస్తున్నట్టు రూ.5000 కాకుండా రూ. 7500 ఇస్తానని ఎన్నికల ప్రచార సభల్లో కాంగ్రెస్ ఊదరగొట్టింది. ఏడాదికి 15 వేలు ఇస్తానని మ్యానిఫెస్టోలో చేర్చింది. వరంగల్ రైతు డిక్లరేషన్‌లోనూ అదే విషయం ప్రకటించింది. ఏడాది గడిచింది. కాంగ్రెస్ హామీల అసలు రంగు బయటపడింది.

ఒక్కొక్క గ్యారెంటీని అటకెక్కిస్తున్న రేవంత్ సర్కార్.. రైతు హామీలకూ మంగళం పాడుతూ వచ్చింది. కొర్రీలు, కోతలు పెట్టి రుణమాఫీని మూడోవంతుకు పరిమితం చేసింది. బోనస్‌ను బోగస్ చేసింది. వానకాలం సీజన్‌కు రైతుభరోసాను ఎగవేసింది. మంత్రివర్గం, సబ్‌కమిటీ, అభిప్రాయ సేకరణ అంటూ డ్రామాలాడి చివరికి ఎకరానికి 15000 ఇవ్వడం తనవల్ల కాదని ఇప్పుడు తేల్చేసింది. 12వేలతోనే సరిపెట్టుకోమని చెప్తున్నది. అది కూడా సాగుయోగ్యమైన భూమికే ఇస్తామని కోతల కొరడా ఝులిపిస్తున్నది. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరిట రైతు కూలీలకు 12 వేలు ఇస్తామంటూ కొత్త గారడీకి తెరతీసింది.

### హామీ తుంగలో తొక్కిన కాంగ్రెస్.. రైతు భరోసాకు ధోకా

### కొండంతరాగం తీసి రేవంత్ సర్కార్ కోతలు, కొర్రీలు

- ఎన్నికలకుముందు ఎకరానికి 15 వేలు ఇస్తామని ప్రచారం
- తమదే గ్యారెంటీ అని చెప్పుకొన్న ఖర్గే, రాహుల్, ప్రియాంక
- వరంగల్ డిక్లరేషన్, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోనూ అదే హామీ
- ఏడాది కాలయాపన.. వానకాలం భరోసా కూడా ఎగవేత
- ఇప్పుడు అసలు విషయం బయటపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- పంట సీజన్‌కు 6వేలు మాత్రమే ఇవ్వగలమంటూ ప్రకటన
- అది కూడా 'సాగు యోగ్యమైన భూమి'కే ఇస్తామన్న సీఎం
- సాగు యోగ్య భూమి అంటే ఏమిటో స్పష్టతనివ్వని సర్కార్
- రుణమాఫీ, బోనస్ అనుభవాలతో బెంబేలెత్తుతున్న రైతులు

హైదరాబాద్, జనవరి 4(నమస్తే తెలంగాణ): వరంగల్ రైతు డిక్లరేషన్, మ్యానిఫెస్టో సాక్షిగా కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీని తుంగలో తొక్కింది. మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ధోకా ఇచ్చింది. రైతు భరోసాలో కోత పెట్టింది. రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరాకు సీజన్‌కు రూ.7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇస్తామంటూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, మల్లికార్జునఖర్గే ఇప్పుడు మాటతప్పారు. ఎకరానికి రూ.15 వేలు కాదు.. రూ.12 వేలు మాత్రమే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వ్యవసాయయోగ్యమైన భూములకు ఎకరాకు సీజన్‌కు రూ.6 వేల చొప్పున ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పారు. తద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తప్పింది. ఇప్పటికే వానకాలం పంటలకు రైతు భరోసా ఇవ్వకుండా రైతులకు రూ.11వేల కోట్లను ఎగ్గొట్టింది. ఇప్పుడు యాసంగిలో కోతలు, షరతులతో పంపిణీకి సిద్ధమవుతున్నది. గత అసెంబ్లీ › 6వ పేజీలో



రైతు భరోసా పథకం కింద రైతులకు ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని వరంగల్ రైతు డిక్లరేషన్‌లో చెప్పినం. చెప్పిన ప్రకారం ఇచ్చి తీరుతం.

-2023 సెప్టెంబర్ 13న తుక్కుగూడ సభలో రాహుల్

రైతు డిక్లరేషన్ ద్వారా ఇందిరమ్మ రైతు భరోసా పథకం కింద భూమి కలిగిన రైతులకు ఎకరానికి ఏడాదికి రూ.15 వేల పెట్టుబడి సాయం అందిస్తాం. కౌలు రైతులకు కూడా ఏడాదికి రూ.15వేలు ఇస్తాం.

- 2022 మే 6న వరంగల్ రైతు డిక్లరేషన్‌లో హామీ.

సోనియమ్మ రైతు భరోసా కింద రైతులకు రూ.15 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. కేసీఆర్ నువ్వు రైతుబంధు పేరిట రైతులకు రూ.10 వేలు బిచ్చమేస్తే, మేం ఆత్మగౌరవం నిలబెట్టడానికి రూ.15 వేలు ఇస్తాం. రైతులు ఇప్పుడు తీసుకుంటే పది వేలే వస్తయి. మేము అధికారంలోకి వచ్చినంక తీసుకుంటే రూ.15వేలు వస్తయి.

- వరంగల్ డిక్లరేషన్ సభలో, ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి

భూమి ఉన్న రైతులతోపాటు కౌలురైతులకు కూడా ఏడాదికి ఎకరానికి రూ.15 వేలు ఇందిరమ్మ రైతుభరోసా అందిస్తాం.

- కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ

## రైతు భరోసాగా 12వేలు ఇస్తం › 6

భూమి లేని కూలీలకూ అంతే సాయం

26 నుంచి కొత్త రేషన్‌కార్డులు: సీఎం



## రైతన్నకు రేవంత్ సర్కార్ దగా

- నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం › 6
- కోతలతో గుండెకోత: మాజీ మంత్రి హరీశ్ ఫైర్
- రైతులకిచ్చిన హామీలనుతుంగలో తొక్కిన కాంగ్రెస్
- వేముల సహా పలువురు బీఆర్ఎస్ నేతల ధ్వజం



సైనిక వాహనం బోల్తా

## నలుగురు జవాన్ల మృతి › 7

జమ్ము కశ్మీర్‌లో ప్రమాదం

సంక్రాంతి సెలవులు

## 11 నుంచి

17 వరకు స్కూళ్లకు సెలవులిచ్చిన విద్యాశాఖ › 9



## ఉద్యోగాలు ఊడుతయ్!

కొత్త వారితో భర్తీ చేస్తాం

సీఆర్టీలకు సీతక్క వార్నింగ్

19 రోజులుగా టీచర్ల సమ్మె

చర్చల టైంలో బెదిరింపులు

ఉద్యోగాలకు భద్రత కల్పించేదాకా ఉద్యమం › 10

తెల్చిచెప్పిన సీఆర్టీ సంఘం

3 నెలలకు మళ్లీ సమ్మె చేస్తామని స్పష్టీకరణ

# తప్పుడు కేసులు! కక్ష సాధింపులు?

### బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా కేసులు

- వాస్తవాలను కప్పిపుచ్చి అధికార పార్టీ అబద్ధపు ప్రచారాలు
- కేటీఆర్‌ను బద్నాం చేయడమే లక్ష్యంగా అడ్డదారిలో యత్నం
- కాంగ్రెస్ నాయకుల చేతిలో పావుగా మారిన ఓ ఉన్నతాధికారి!
- సిరిసిల్లలో కాంగ్రెస్ హయాంలోనే భూముల క్రయ విక్రయాలు
- అయినా అక్రమం అంటూ బీఆర్ఎస్ నేతలపై కేసుల బనాయింపు



బాధితుడు బొల్లి రామ్మోహన్

కరీంనగర్, జనవరి 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బద్నాం చేయడమే లక్ష్యంగా అధికార పార్టీ పావులు కదుపుతున్నది. ప్రజల కోసం నిత్యం ప్రశ్నించే గొంతును నొక్కేందుకు అడ్డదారుల్లో వెళ్తున్నది. అందుకోసం సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాన్ని వేదికగా చేసుకొని తన ప్లాన్‌ను అమలు చేస్తున్నది. ఉన్నతస్థాయి అధికార యంత్రాంగాన్ని తన గుప్పిట్లోకి తీసుకొని, బీఆర్ఎస్ శ్రేణులు, సీనియర్ నాయకులు, కేటీఆర్ అనుచరులపై అక్రమ కేసులు బనాయిస్తూ అరెస్టుల పేరిట వికృత పర్వాన్ని కొనసాగిస్తున్నది. ఇటీవల అరెస్టయిన బీఆర్ఎస్ సీనియర్ లీడర్ బొల్లి రామ్మోహన్, మరో నాయకుడు అగ్గిరాములు, జిందం దేవదాస్, సురభి నవీన్‌రావు తదితరుల కేసులను నిశితంగా పరిశీలిస్తే.. అధికార పార్టీతో కలిసి అధికారయంత్రాంగం ఎంత కక్షపూరితంగా వ్యవహరిస్తున్నదో అర్థమవుతుంది. నిబంధనలకు విరుద్ధంగా భూమి కొనుగోలు చేశారని, కబ్జాలు చేశారని అబద్ధపు ప్రచారాలు చేయడంతోపాటు తప్పుడు కేసులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నది. అయితే బీఆర్ఎస్ నాయకులు మాత్రం ఈ అక్రమ కేసులకు తలొగ్గడం లేదు. అధినేత కేటీఆర్ అభయంతో నిజానిజాలను న్యాయస్థానాల్లో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. వారి పోరాటబాట ప్రస్తుతం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడితోపాటు అక్రమ కేసులు పెట్టిన అధికారుల్లోనూ వణుకు పుట్టిస్తున్నది. నిజానికి ఇటీవల అరెస్టయిన మెజార్టీ నాయకులు చేసిన క్రయ విక్రయాలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగినవే. ఆనాడు ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జరిగినవే. సిరిసిల్ల కేంద్రంగా బీఆర్ఎస్ నాయకులపై › 2వ పేజీలో



కర్ణాటకలో › 7

## మెట్రో బాదుడు

15% చార్జీల పెంపు యోచనలో కాంగ్రెస్ సర్కార్

నేడో రేపో పాల చార్జీలను పెంచనున్నట్టు ప్రకటన

## మీ ప్రవర్తన అమానవీయం › 7

నిందితుడు బలవంతంగా వాంగ్మూలం ఇచ్చేలా 15 గంటల సుదీర్ఘ విచారణా?

ఈడీ తీరును తప్పుబట్టిన సుప్రీంకోర్టు



దూరంతో పెరిగిన భారం

## 4000 కోట్లు

7,300కోట్లకు అంచనాలు పెంచి నగరానికి నీళ్లా!

- వ్యాప్కోస్ పేరిట కాంగ్రెస్ సర్కార్ అసంబద్ధ వాదనలు
- మల్లన్నసాగర్ నుంచి ఎత్తిపోతలతో నష్టమే › 2
- కాస్ట్-బెనిఫిట్ రేషియోను విస్మరిస్తున్న పాలకులు
- ఈ ప్రతిపాదనను సమర్థించలేకపోతున్న ఇంజినీర్లు
- కొండపోచమ్మ నుంచైతే 65 టీఎంసీల భరోసా
- వెయ్యి కోట్లతోనే 10 టీఎంసీలకు కేసీఆర్ ప్లాన్





